క్లుప్తంగా

ఎమ్మెల్సీ ఎన్నికకు బందోబస్తు చర్యలు



వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్

పరకాల : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించేందుకు బందోబస్తు చర్యలు చేపట్టినట్లు వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ తెలిపారు. పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని 27వ బూత్‌ను సోమవారం ఆయన సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాట్లను స్థానిక పోలీసు అధికారులను, భద్రత చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్‌ను ప్రతిఒక్కరూ పాటించాలని ఆదేశించారు. ఆయనవెంట పరకాల సీఐ క్రాంతికుమార్, ఎస్సైలు శివకృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతులకు ఉచిత శిక్షణ

హసన్‌పర్తి: సంస్కృతి విహార్‌లోని స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతులకు బ్యూటీ పార్లర్, కుట్టు మిషన్, మగ్గం వర్క్‌లో నెల రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ రవి తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతులు దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. 18ఏళ్ల నుంచి 45ఏళ్ల వయస్సు గల తెలుపు రేషన్ కార్డులు ఉన్న వారు మార్చి 3వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 98493 07873 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ ఆవిర్భావం



కేయూ క్యాంపస్: ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్‌ను కాకతీయ యూనివర్సిటీలో సోమవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా డాక్టర్ వాడపెల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కొమురయ్య, జాయింట్ సెక్రటరీగా గుడేటి నరేష్‌కుమార్, కోశాధికారిగా కల్లెపల్లి ప్రశాంత్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ సంకినేని వెంకట్, శ్రావణ్‌కుమార్, గుండు సురేష్, లీలావతి బిట్లాని ఎన్నికయ్యారు.

ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం వరంగల్ -2 డిపో కమిటీ ఎన్నిక

హన్మకొండ: ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ -2 డిపో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భాషబోయిన కుమారస్వామి, సెక్రటరీగా వైనాల భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా రావుల రమ, సందుల రాధిక, ఉపాధ్యక్షులుగా ఆర్.సారంగపాణి, గొల్ల స్వామి, జాయింట్ సెక్రటరీలుగా కె.వేణుగోపాల్, గోలి వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గుర్రపు వరలక్ష్మి, గ్యారెజీ సెక్రటరీగా ఆర్ఎస్ రావు ఎన్నికైనట్లు సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గొలనుకొండ వేణు, మాదారపు సాంబయ్య తెలిపారు.

శివరాత్రి ఆధ్యాత్మిక సమ్మేళనానికి కేటీఆర్‌కు ఆహ్వానం

హన్మకొండ/హన్మకొండ కల్చరల్: శివరాత్రిని పురస్కరించుకుని ఈనెల 26న హనుమకొండలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును ఆహ్వానించారు. ఈమేరకు హైదరాబాద్‌లో కేటీఆర్‌ను ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి సోమవారం కలిసి ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు.

సభ్యత్వాల నమోదులో వరంగల్ ముందంజ

వరంగల్: మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో లక్ష సభ్యత్వాలు నమోదు చేయడంలో వరంగల్ జిల్లాను ముందంజలో నిలిపిన పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మను హైదరాబాద్‌లో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ సోమవారం సన్మానించారు. పార్వతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు సలహాలు, సూచనలతో వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపినట్లు ఆమె తెలిపారు.

టిబెటిన్ సమస్యలపై బైక్ ర్యాలీ

నయీంనగర్: టిబెటన్ సమస్యలు పరిష్కరించాలని నేపాలి టిబెటిన్ యువజన కాంగ్రెస్ చేపట్టిన 35రోజుల బైక్ ర్యాలీ తెలంగాణకు చేరుకుంది. సోమవారం హనుమకొండకు చేరుకున్న బైక్ ర్యాలీకి ఏఐసీసీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు తెలుపుతూ స్వాగతం పలికారు. టిబెటిన్ సంస్కృతీ సంప్రదాయాలు, వారి దేవాలయాలు ఇక్కడ ఉండాలని నేపాలి టిబెటన్ యువజన కాంగ్రెస్ ర్యాలీ చేపట్టిందన్నారు.

జంక్షన్..టెన్షన్

- మారని గుడెప్పాడ్ జంక్షన్ తీరు
- గుంతలమయంగా హైవే రోడ్డు
- మరమ్మతులకు వెనుకాడుతున్న అధికారులు



కంకర తేలిన హైవే రోడ్డు



ప్రమాదకరంగా రోడ్డు

ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్ హైవే జంక్షన్ వాహనదారులను టెన్షన్ పెడుతోంది. హైదరాబాద్–భూపాలపట్నం అలాగే హైదరాబాద్–సిరోంచ జాతీయ రహదారులకు కూడలిగా ఉన్న గుడెప్పాడ్ జంక్షన్ ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతోంది. నిత్యం ఈ దారిగుండా స్థానిక ఎమ్మెల్యేతో పాటు జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు ప్రయాణిస్తున్నప్పటికీ మరమ్మతులకు మోక్షం లభించడం లేదనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మార్గంలో రహదారి నిర్మాణం చేపట్టి కొంతకాలమే అయినప్పటికీ రోడ్డు మొత్తం ధ్వంసమైంది. నిత్యం వివిధ రాష్ట్రాలకు ఈ మార్గం గుండా బస్సులు, ఇతర రవాణా వాహనాలు కాకుండా వందల సంఖ్యలో అధిక లోడ్‌తో లారీలు వెళ్తుంటాయి. వాహనాల రద్దీతో రోడ్డుపై కంకర తేలడంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఇటీవల పదుల సంఖ్యలో ప్రమాదాలు చోటుచేసుకోగా పలువురు వాహనదారులు గాయపడగా, మరికొందరు మృత్యువాత పడ్డారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భంలో స్థానిక పోలీస్‌లు తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ మార్గంలో డివైడర్ల ఏర్పాటు కూడా శాస్త్రీయ పద్ధతిలో పూర్తికాలేదు. రాత్రివేళ ఈ జంక్షన్‌లో హైమాస్ లైట్లు లేకపోవడంతో చీకటి కమ్మేసి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా హైవే అధికారులు, ప్రజాప్రతినిధులు గుడెప్పాడు జంక్షన్‌ను పరిశీలించి రోడ్డు మరమ్మతులు చేపట్టి, లైటింగ్ సౌకర్యం కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు.

సంక్షిప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ



శాయంపేట : మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ మత్స్యగిరి స్వామి, శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ సామల భిక్షపతి తెలిపారు. ఈ మేరకు సోమవారం జాతరకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. ఈనెల 26వ తేదీన నిర్వహించే శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, ప్రథమ రుద్రాభిషేకం, 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అర్చనలు, అభిషేకాలు, రాత్రి 9.50గంటలకు శివ పార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి 12గంటలకు లింగోద్భావ పూజ, అష్టోత్తర, శత బిల్వార్చన నీరాజనం, మంత్రపుష్పం పూజలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, మార్త సుమన్, కొలగాని శ్రీనివాస్, కోమటి గణేశ్, నీల కోమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



శాయంపేట : మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన వల్లుల సాహిత్య గత సంవత్సం హనుమకొండలోని ఓ ప్రైవేట్ కళాశాల భవనంపై నుంచి పడి మృతిచెందింది. సోమవారం గట్లకానిపర్తి గ్రామంలో సాహిత్య మొదటి సంవత్సరిక కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బోనెపల్లి రఘుపతిరెడ్డి పాల్గొని సాహిత్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ సమావేశానికి తరలిన నాయకులు

శాయంపేట : హైదరాబాద్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి నాయకులు వెళ్లారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేశ్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముఖేష్, నాయకులు భాస్కర్, సదయ్య, చిరంజీవి, రాజయ్య, కుమార్, నగేష్, విజయ్, తిరుపతి, మహేందర్, రమేశ్‌తో పాటు తదితరులు తరలివెళ్లారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



ఎల్కతుర్తి : మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన కాస్పద నాగమణి ఇటీవల సెల్‌ఫోన్ పోగొట్టుకుంది. కాగా ఆమె స్థానిక పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. ఎస్సై ప్రవీణ్‌కుమార్ సీఆర్ టెక్నాలజీ వినియోగించి సెల్‌ఫోన్ సిగ్నల్స్‌ను ట్రేస్ చేసి పట్టుకున్నారు. అనంతరం సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నాగమణికి అందించారు. ట్రైనీ ఎస్సై గోవర్ధన్, సిబ్బంది స్వరూప ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్‌లకు కృతజ్ఞతలు తెలిపింది.

విరుబూసిన మోదుగు పూలు



మండలంలోని పీచర శివారు వేములపల్లికి వెళ్లే దారిలో మోదుగు పూలు విరబూసి కనువిందు చేస్తున్నాయి. ఎరుపు రంగులో విరబూసిన ఈ పూలు అటుగా వెళ్లే వారిని ఆకట్టుకుంటున్నాయి.

- వేలేరు

మార్చి 15లోగా పూర్తిచేయాలి



దామెర : పశువుల షెడ్డు నిర్మాణంపై ఎంపీడీఓ విమల రైతులకు సోమవారం శిక్షణ ఇచ్చారు. నేటి నుంచి పనులు మొదలు ప్రారంభించి మార్చి 15వ తేదీ లోగా పనులు పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రైనింగ్ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు.

పరకాలలో ఎమ్మెల్సీ కవిత సందడి



పరకాల : పట్టణంలోని శ్రీనివాసకాలనీలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఆమెకు స్వాగతం పలుకడం నుంచి తిరుగుప్రయాణం వరకు కార్యకర్తలు ఆమెతో ఫోటోలు దిగేందుకు పోటీపడటంతో తోపులాట జరిగింది. తోపులాటలో కవితతో పాటు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి కొంతమేరకు ఇబ్బంది పడ్డారు. దింతో ఆమె అంగరక్షకులు, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి కార్యకర్తల నుంచి తాకిడి రాకుండా అడ్డుకున్నారు.


పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

శాయంపేట : మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–2001 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాల రోజుల్లో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, క్లాస్ రూంలల్లో కొద్దిసేపు కూర్చున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వినుకొండ సీతారామన్న, బెజ్జంకి పూర్ణచారి, ప్రదీప్‌కుమార్, జయ్‌పాల్‌రెడ్డి, జీవన్‌కుమార్, రాజేశ్, సతీశ్, కిశోర్, శ్రీధర్, మజీనీత్, విద్యాసాగర్, అంజాద్, రాజు, ప్రభాకర్, స్వాతి, సంధ్యారాణి, జ్యోతి, కవిత, ప్రణీత, సుమలత పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ తిరుమల్

వేలేరు : మండలంలోని మల్లికుదుర్ల గట్టు మల్లికార్జున స్వామి ఆలయాన్ని కాజీపేట ఏసీపీ తిరుమల్ సోమవారం సందర్శించారు. మహాశివరాత్రి సందర్భంగా గట్టు మల్లన్న ఆలయంలో నిర్వహించే జాతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తాగునీరు, వైద్యం, విద్యుత్ సౌకర్యాల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల విషయంలో తగ్గేది లేదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆయన వెంట ధర్మసాగర్ సీఐ ప్రవీణ్‌కుమార్, వేలేరు ఎస్సై సురేశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

దామేశ్వర ఆలయంలో వార్షికోత్సవం

దామెర : మండల కేంద్రంలోని దామేశ్వరాలయంలో నేటి నుంచి 26వ తేదీ వరకు 108 కలశాలతో వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 26వ తేదీన దామేశ్వర స్వామికి ఉదయం 5గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రారంభమవుతుందని, రాత్రి 7గంటలకు శివపార్వతుల కల్యాణం, పంచామృత అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హన్మకొండ: హనుమకొండలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు సభ్యురాలు డాక్టర్ కరుకాల అనితారెడ్డి కోరారు. ఈమేరకు వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ఆమె సోమవారం సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న ఫిజియోథెరఫీ చికిత్స తీరు, వయోవృద్ధుల ఆట విడుపు కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, లైబ్రరీ, ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించారు. సుబేదారిలోని రెడ్‌క్రాస్ సొసైటీలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వయోవృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రమౌళి, సెక్రటరీ దేవాచారి, సరళ, డాక్టర్ ఉమ, వాణి పాల్గొన్నారు.

బాలలతో పనిచేయిస్తే కఠిన చర్యలు



మామునూరు: బాలలతో పని చేయించడం చట్టరీత్యా నేరమని, బడీడు పిల్లలను బడికి పంపించాలని మామునూరు ఇన్‌స్పెక్టర్ రమేశ్ సూచించారు. మామునూరు ఎస్సైలు శ్రీకాంత్, కృష్ణవేణి ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ), యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్‌మెంట్ సౌజన్యంతో వరంగల్ నక్కలపెల్లి ఇటుక బట్టీల వద్ద బట్టీల యజమానులు, కార్మికులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి పనికోసం వచ్చే కుటుంబాల పిల్లలను బడికి పంపించాలని, బడికి పంపించకుండా పని చేయిస్తే బట్టీ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న రూరల్ డివిజన్ ఇంజనీర్ సామ్యనాయక్

ఎల్కతుర్తి : మండలంలోని రైతులు, గృహ అవసరాల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామని డివిజన్ రూరల్ ఇంజనీర్ సామ్యనాయక్ అన్నారు. ఈ మేరకు మండలంలోని దామెర గ్రామంలో వన్ఇన్‌టూ (5) ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా రైతులకు, గృహ అవసరాల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతున్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, స్వంతగా ఎలాంటి ప్రయత్నాలు చేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంజనీర్లు దర్శన్‌కుమార్, ఏడీఈ జానకిరామ్‌రెడ్డి, ఏడీఈ వంశీ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి



పరకాల : మాట్లాడుతున్న ఆర్డీఓ నారాయణ



కమలాపూర్ : మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

- ఆర్డీఓ డాక్టర్ నారాయణ

పరకాల : విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆర్డీఓ డాక్టర్ నారాయణ సూచించారు. మండల పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, సోషల్ వేల్ఫేర్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత, వ్యక్తిత్వ వికాసంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రఖ్యాత మోటివేటర్ దిలీప్‌కుమార్ విద్యార్థులకు చదవడం, జ్ఞాపకశక్తి పెంపుదల, పరీక్షలు రాయడంలో మెలకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ హాజరైన మాట్లాడారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, మండల విద్యాశాఖాధికారి రమాదేవి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో రాణించాలి

కమలాపూర్ : రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓ శ్రీధర్ సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో కమలాపూర్‌లోని ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో మండలంలోని పదో తరగతి విద్యార్థులకు సోమవారం ఒక్కరోజు ఓరియంటేషన్, మోటివేషన్ క్లాస్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని, ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందించే సలహాలు, సూచనలు పాటించి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు తక్కువ సమయం ఉందని, ఇప్పటి నుంచే శ్రద్ధగా చదువుకుని పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. సమయపాలన, సాధన, సరైన ఆహారం, సానుకూల వైఖరి, చక్కని చేతి రాత విజయానికి తోడ్పడుతాయని అన్నారు. సినిమాలు, సెల్‌ఫోన్, క్రికెట్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్, సబ్జెక్ట్ నిపుణులు విష్ణుమూర్తి, భూమలింగం, వాసు, శివశంకర్, శ్రీనివాస్, రమేశ్, నర్సింగరావు, సీఆర్పీలు సుభాశ్, శ్రీనివాస్, కరుణ, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ నాగేంద్రతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రతిభా పోటీలు



శాయంపేట : పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



నడికూడలో..

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పఠన, లిఖిత, గణిత ప్రతిభా, పాఠవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం పెద్దకోడెపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మాలోతు సారయ్యానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎంఈఓ గడ్డం భిక్షపతి హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలగు, ఆంగ్లం, గణితంపై పఠన, లిఖిత, చతుర్విద పక్రియలపై పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు పఠన, లిఖిత, గణిత భావనలు పెంపొందించేందుకు ప్రతిభా పాఠవ పోటీలు ఉపయోగపడుతాయని తెలిపారు. అనంతరం ఈ ప్రతిభా పాఠవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నడికూడలో..

నడికూడ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పఠన, లిఖిత, గణిత ప్రతిభా పాఠవ పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, ప్రశంసపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చేతన్‌కుమార్‌రెడ్డి, సీఐ క్రాంతికుమార్, ఎంఈఓ హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దామెర : ప్రతిభా పాఠవ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యం మెరుగు పడుతుందని తహసీల్దార్ జ్యోతివరలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పఠన, లిఖిత, గణిత ప్రతిభా పాఠవ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలగు, ఆంగ్లం, గణిత సబ్జెక్టుల్లో పఠన, లిఖిత, చతుర్విద పక్రియలపై పోటీలు నిర్వహించడం మంచి ఆలోచన అన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్‌కుమార్, ఎస్సై అశోక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అధికారులు, నాయకులు

దామెర : మండలంలోని ఊరుగొండ గ్రామంలో గల శ్రీభవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం మహా గణపతి పూజ, రుద్రభిషేకం, శ్రీలక్ష్మీ గణపతి, నవగ్రహ మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు వైభవంగా జరిపించారు. రామలింగేశ్వరస్వామి అనుగ్రహం ప్రజలపై ఉండాలని వేడుకున్నట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విమల, ఏపీఓ శారద, ఏఓ రాకేశ్, ఏఈఓ అరుణ్, డాక్టర్ కాశీప్రసాద్‌రావు, శ్రీరాంరెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకునికి పరామర్శ

దామెర : మండలంలోని ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కిన్నెర రమేశ్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.